జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 28 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 4

## మీడియా సెంటర్ ను ప్రారంభించిన అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్ మొదటి అంతస్తులోని ఎఫ్ 3 లో ఉన్న డిపిఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ను, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎన్నికల సజావు నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున

మిగతా 2 లో...



# పంచాయతి ఎన్నికల... నామినేషన్ స్వీకరణ ప్రక్రియ కలెక్టర్ తనిఖీ

- నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలి
- ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

**రఘునాథపాలెం, ప్రజాజ్యోతి:** ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శకంగా విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం నుండి మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ మొదలైంది. రఘునాథపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చింతగుర్తి, గణేశ్వరం, రఘునాథపాలెం గ్రామాల నామినేషన్లు స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. దాఖలు చేసే నామినేషన్ ప్రతాలను పరిశీలించారు. ఎన్నికల విధులు, బాధ్యతల పట్ల సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే ఎన్నికలకు సంబంధించి నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, ఏలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తర్వాత పోటీ అభ్యర్థుల ప్రకటన, వారికి గుర్తుల కేటాయింపు తదితర అంశాలపై పూర్తి భాద్యతతో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలోని 7 మండలాలలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో 192 సర్పంచ్, 1740 వార్డు సభ్యల స్థానాలకు గురువారం నుండి ఈనెల 29 శనివారం వరకు ఉదయం గం.10–30 నిమిషాల

మిగతా 2 లో...




## డిప్యూటీ సీఎం ఎంపీలతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరైన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి

- కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న పలు సమస్యలపై చర్చ
- డోర్నకల్- మిర్యాలగూడ ప్రత్యామ్నాయ రైల్వే లైన్ సహా.. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అంశాలను ప్రస్తావించిన రామసహాయం

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న పలు అంశాలకు సంబంధించి గురువారం సాయంత్రం ప్రజా భవన్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు తెలంగాణ ఎంపీలతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి 9వ షెడ్యూల్లో సవరణ కోసం పార్లమెంట్ లో చర్చ తీసుకు రావలసిందిగా, ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రధానిని కలిసేందుకు సిద్ధంగా ఉన్నామని, పార్లమెంట్ సమావేశాల సందర్భంగా తెలంగాణ ఎంపీలకు అవసరమైన సమాచారాన్ని నిమిషాల్లో అందించేందుకు ఢిల్లీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని

మిగతా 2 లో...

## ప్రభుత్వ పాఠశాలలో చదువేటువంటి బాల బాలికలకు నాణ్యమైన విద్య అందించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారిని చైతన్య జైని

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** గురువారం ఖమ్మం నూతన కలెక్టరేట్ భవనములోని మీటింగ్ హాల్లో జిల్లాలోని 28 పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్య జైని ఒక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమక్షా సమావేశంలో ఒక్క ప్రతి ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలకు ఏఏ ఇంటర్వెన్షన్ ద్వారా ఏ ఏ నిధులు వచ్చినాయి అనే విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకుని వచ్చారు.అదేవిధంగా తమ తమ పాఠశాలలో నిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమాల అమలు తీరుతెన్నులను వివరించారు.అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివేటువంటి బాల బాలికలకు నాణ్యమైన




విద్య అందేలా చూడాలని,పాఠ్య,సహపాఠ్య కార్యక్రమాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

మిగతా 2 లో...

## ప్రతి ఒక్కరికి సంతోషాన్ని కలిగించే సంతృప్తికరమైన అభిరుచి అలవాటుగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- చిన్నప్పటి నుండి తపాలా స్టాంపులను అసక్తిగా సేకరించాను
- వివిధ రకాల స్టాంపులతో దేశ చరిత్ర, సంస్కృతి, ప్రకృతి ప్రతిబింబిస్తాయి
- డి.పి.ఆర్.సి. భవనంలో నిర్వహిస్తున్న ఖమ్మం జిల్లాస్థాయి



ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక తమకు సంతోషాన్ని కలిగించే సంతృప్తికరమైన అభిరుచి ప్రతి ఒక్కరికి అలవాటుగా ఉండాలని ,దాని వలన వ్యక్తిత్వం

మిగతా 2 లో...

## మీడియా సెంటర్ ను ప్రారంభించిన అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి




(మొదటి పేజీ తరువాయి...)

కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు, ఎన్నికలు సక్రమంగా నిర్వహించడంలో పాత్రికేయులు తమ వంతు పాత్ర పోషించాలని,ఎతికల్ ఓటింగ్,ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించాలని, ఎన్నికలకు సంబంధించి సరైన సమాచారం ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మీడియా సెంటర్ ద్వారా పాత్రికేయులకు అవసరమైన సరైన సమాచారం సకాలంలో అందించడం జరుగుతుందని, ఎన్నికల సందర్భంగా ఎటువంటి ఊహాగానాలకు చెందిన వార్తలను వెరిఫై చేసుకోకుండా రాయవద్దని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలంటే ముందుగా మీడియా సెంటర్ లోని ఎంసిఎంసీ కమిటీని సంప్రదించి అనుమతి తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్, డిపిఓ ఆశాలత, అదనపు పిఆర్వో ఎండి. అయూబ్ ఖాన్,ఎంసిఎంసి కమిటీ సభ్యులు,కార్యాలయ టైపిస్ట్ ప్రవళిక,కంప్యూటర్ ఆపరేటర్లు నవీన్,హరీష్, సిబ్బంది చింతల శ్రీనివాస్ రావు, చావా నారాయణ,తాజుద్దీన్,మంగ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతి ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ కలెక్టర్ తనిఖీ

(మొదటి పేజీ తరువాయి...)

నుండి సాయంత్రం 5.00 గంటలకు వరకు కేటాయించిన కేంద్రాలలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరిస్తారని అన్నారు. మొదటి విడుతలో 3వేల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాటు చేశామని కలెక్టర్ వివరించారు. ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ఎన్నికల నిర్వహణలో సంపూర్ణ మద్దతు ఎన్నికల సిబ్బందికి అందించాలని, ప్రతి గ్రామంలో ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన మేర అధికారులు, సిబ్బంది, పోలీసు సుమారు 8వేల మంది నియామకం పూర్తి చేశామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలు, ఓటర్ జాబితా వివరాలు సంబంధిత పోటీ చేసే అభ్యర్థులకు సమాచారం అందిస్తామని అన్నారు. నామినేషన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఎటువంటి ర్యాలీ, ప్రచారాలు అనుమతి లేవని, ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తూ అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు, మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ వెంట రఘునాథపాలెం మండల తహసీల్దారు శ్వేత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదువేటువంటి బాల బాలికలకు నాణ్యమైన విద్య అందించాలి

(మొదటి పేజీ తరువాయి...)

అన్ని రంగాలలో ముందంజలో ఉండేలా వినూత్నమైన కార్యక్రమాలకు రూపకల్పన జరపాలని సూచించారు.విద్యార్థులను విజ్ఞాన యాత్రలకు తీసుకొని వెళ్లడం,శాస్త్ర సాంకేతిక రంగాలు,పరిశోధన,అభివృద్ధి రంగాలపై మక్కువ పెరిగేలా మరిన్ని ఇంటరాక్షన్ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.అదేవిధంగా ఒకేషనల్ విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ బాలికలకు ఆత్మరక్షణ విద్యను,బాలురకు ఇతర ఒకేషనల్ శిక్షణలు అందజేస్తూ పీఎం శ్రీ పాఠశాలలు ది బెస్ట్ అనిపించుకునేలా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ,క్వాలిటీ కోఆర్డినేటర్ పెసర ప్రభాకర్ రెడ్డి, జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ రూబీ,మండల విద్యాశాఖ అధికారులు వీరస్వామి,వెంకటేశ్వర్లు,నివేదిత,సత్యనారాయణ, తదితరులు మరియు జిల్లాలోని 28 పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సంతోషాన్ని కలిగించే సంతృప్తికరమైన అభిరుచి అలవాటుగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఆత్మవిశ్వాసం, జిజ్ఞాస పెరగడానికి దోహదపడుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
అన్నారు.డి.పీ.ఆర్.స భవనంలో గురువారం జిల్లా తపాలా శాఖ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే ఖమ్మం జిల్లా స్థాయి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ 2025 ను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు.ఏర్పాటు చేసిన వివిధ రకాల తపాలా స్టాంపుల ప్రదర్శనను విద్యార్థులతో కలిసి అసక్తిగా కలెక్టర్ తిలకించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ చిన్నతనంలో తాను పోస్టల్ స్టాంపులను చాలా ఆసక్తితో సేక రించేవాడిన ని, స్నేహితుల తో తపాలా స్టాంప్ లను మార్చుకొని చాలా పెద్ద కలెక్షన్ పెట్టుకునే వాడినని గుర్తు చేసుకున్నారు. ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ లో పాల్గొన్నడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.చిన్నతనంలో



కరీంనగర్ జిల్లాకు చెందిన చాలా మంది ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లే వారని, స్నేహితుల పేరెంట్స్ గల్ఫ్ దేశాలకు వెళ్లినప్పుడు అక్కడి స్టాంపులు తీసుకుని రావాలని కోరినట్లు కలెక్టర్ తెలిపారు. స్టాంపుల సేకరణ చాలా సంతోషాన్నికలిగించిందని, అది ఒక దేశ చరిత్ర, సంస్కృతి, ప్రకృతి,విజ్ఞానం చూపిస్తుందని అన్నారు. ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ పిల్లలకు చాలా ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రతి ఒక్క వ్యక్తికి ఆనందాన్ని కల్గించే ఒక హాబీ తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. హాబీ మన వ్యక్తిత్వం, పరిశోధనతత్వం, ఆత్మవిశ్వాసం, జిజ్ఞాస, క్రమశిక్షణ పెరగడానికి ఉపయోగ పడుతుందని అన్నారు .ప్రస్తుత జనరేషన్ ఎక్కువ డిజిటల్ వైపు అడుగులు వేస్తుందని, ఔట్ డోర్ యాక్టివిటిస్, స్నేహితులతో బయట ఆడుకోవడం చాలా తగ్గిపోయిందని, దీని వలన లాభాల కంటే నష్టం ఎక్కువగా జరుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.పిల్లలు డిజిటల్ ప్లాట్ ఫారం మొబైల్, ఇన్స్టగ్రామ్, ఫెస్బుక్, వాట్సప్ యూట్యూబ్ లలో తక్కువ సమయం గడపాలని కలెక్టర్ సూచించారు. ఫిలాటెలిక్ అలవాటు పోస్టల్ స్టాంపు సేకరణ చాలా ఆనందం కలిగిస్తుందని, మనం కొంచెం శ్రమ పెట్టి సేకరించిన స్టాంపులు లేదా ఇతర హాబీల వలన మనకు అధిక సంతృప్తి వస్తుందని అన్నారు.పోస్టల్ స్టాంపు సేకరణ అలవాటు భవిష్యత్తు తరాలకు అందించాలని కలెక్టర్ కోరారు.అనంతరం జిల్లా పోస్టల్ భీమాపాలసీ పరిహారం చెక్కులను లబ్ధిదారులకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అందజేశారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ పర్యవేక్షకులు వీరభద్ర స్వామి, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల అన్ని రకాల పెండింగ్ బిల్లులు 3 నెలల్లో 3 వాయిదాల్లో మొత్తం బిల్లులు ఒకేసారి చెల్లించాలి

- ఖమ్మం జిల్లా శాఖ చేపట్టిన 30 గంటల నిరాహార దీక్షలో
- రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుంకర బిక్షం గౌడ్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ఉపాధ్యాయ,ఉద్యోగ పెండింగ్ బిల్లులు పెన్షనర్స్ బకాయిలు పెండింగ్ డి ఎ లు విడుదల, పి అర్ సి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టిఆర్టియు ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వద్ద అమరవీరుల స్థూపం వద్ద తలపెట్టిన 30 గంటల నిరాహార దీక్షను రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పులగం దామోదర్ రెడ్డి సుంకర బిక్షం గౌడ్ ప్రారంభిస్తూ సంఘీభావం తెలిపారు. ముందుగా తెలంగాణ అమర వీరులకు నివాళులర్పించి దీక్షను మొదలు పెట్టామని ఈ దీక్షకు జిల్లా నలుమూలల నుండి ఉపాధ్యాయులు పెద్ద మొత్తంలో హాజరై తమ మద్దతును తెలియజేస్తున్నారని ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కట్ట శేఖర్ రావు ఆర్ రంగారావు పేర్కొన్నారు.దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర బిక్షం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరములు కావస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల మంజూరు లో మార్పు రాలేదని, ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటుగా మంత్రివర్గ ఉపసంఘం అధికారుల కమిటీ పి ఆర్ టి యు రాష్ట్ర సంఘం, ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి,జేఏసీ నాయకత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ పెండింగ్ బిల్లుల పై చర్చించడం అనేకసార్లు ప్రాతినిధ్యం చేయటం జరిగిందని నెలకు 700 కోట్లు బకాయిలు చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం చెల్లించడం లో పారదర్శకత లోపించిందని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ రెండు సం రాలు దాటిన ★ పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించకపోవడం శోచనీయమని ఉపాధ్యాయులు దాచుకున్న జీపీఎఫ్, టి ఎస్ జి ఎల్ ఐ డబ్బులు, పూర్తిగా చెల్లించకపోవడం దురదృష్టకరమని, పెండింగ్ డిఏలు పి ఆర్ సి ఊసే లేకుండా పోయిందని వారు పేర్కొన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ పెండింగ్ బిల్లుల పరిష్కారంలో చొరవచోపకపోతే ఖమ్మం జిల్లా శాఖ చేపట్టిన నిరాహార నిరాహార దీక్ష రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి నాంది పలుకుతుందని తెలిపారు.నెలకు 700 కోట్లు చొప్పున కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెండింగ్ బిల్లులు అన్నింటిని రెండు లేదా మూడు దఫాల్లో చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం 700 కోట్ల రు లు చెల్లించిన మళ్ళీ ప్రతి నెల ఉద్యోగ విరమణ బిల్లులు ఇతర బిల్లులు కలిపి 500 కోట్ల రు లు జమ అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు దాని ద్వారా బిల్లులు పెరుకపోతున్నాయని తెలిపారు.అందువలన ప్రభుత్వం నెలకు 700 కోట్లు చొప్పున కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెండింగ్ బిల్లులు అన్నింటిని రెండు లేదా మూడు దఫాల్లో మొత్తం ఒకేసారి చెల్లించాలని డిమాండ్
చేశారు.దీక్షా కార్యక్రమానికి పి ఆర్ పి ఏ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోత్కూరి మధు, కె వెంకట నరసయ్య మాజీ జిల్లా అధ్యక్షులు కె వి ఎస్ చలపతిరావు ఏఐఎఫ్ టి ఓ ఉపాధ్యక్షులు చిత్తలూరి ప్రసాద్ మాస పత్రిక ఉప సంపాదకులు కె వి రమణ ఎడిటోరియల్ సభ్యులు జి వి రమణ తమ సంఘీభావాన్ని తెలపగా 30 గంటల దీక్షలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కట్ట శేఖర్ రావు ఆర్ రంగారావు మాజీ జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జి.విజయ్ అమృత్ కుమార్, ఆర్ బ్రహ్మరెడ్డి జిల్లా బాధ్యులు టి.రత్నకుమార్ సిహెచ్ వి రవికుమార్ జి.కిరణ్ కుమార్ డి.వినోద్ కుమార్ రాష్ట్ర బాధ్యులు డి.వెంకటేశ్వరరావు ఎస్.కె మదార్,రెబ్బా శ్రీనివాస రావు టి హుస్సేన్ మహిళా బాధ్యురాలు ఎస్.కె చాంద్ బేగం పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం ఎంపీలతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరైన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి

(మొదటి పేజీ తరువాయి...)

కేంద్రానికి సంబంధించి 12 శాఖలపై.. 47 అంశాలను గుర్తించినట్లు డిప్యూటీ సీఎం వివరించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అంశాలు ప్రస్తావించిన ఎంపీ రామసహాయం పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల మీదుగా వెళ్లనున్న డోర్నకల్ – మిర్యాలగూడ రైల్వే అలైన్మెంట్ మార్చాలని,ప్రత్యామ్నాయంగా పాపటపల్లి,కురవి, మరిపెడ మీదుగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని గతంలో పలుమార్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సమీక్ష సమావేశంలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గురుకులాల మంజూరు ప్రక్రియ జాప్యాన్ని పరిష్కరించాలని, ఇంకా.. ఉభయ జిల్లాల్లో జాతీయ రహదారుల సమస్య తీర్చాలని కేంద్ర మంత్రుల దృష్టికి గతంలో తీసుకెళ్లినట్లు వివరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని విస్తృత తనిఖీలు పోలీస్ కమిషనర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టామని పోలీస్ కమిషనర్ తెలిపారు.అర్ధరాత్రి సమయాల్లో తీరుగుతున్న అనుమానిత వ్యక్తుల వివరాలు,వేలిముద్రలను తనిఖీ చేస్తున్నారని అన్నారు.విజబుల్ పోలీసింగ్ పటిష్ఠంగా అమలు చేస్తేనే నేరాలు నియంత్రణలో వుంటాయన్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. పోలీస్ గస్తీ పెంచి, పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. హోటళ్ళు,లాడ్జీలపై పోలీసులు సోదాలు నిర్వహించి అనుమానిత వ్యక్తుల పూర్తి వివరాలను సేకరించి,అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు.అదేవిధంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా గంజాయి , రేషన్ బియ్యం, ఇసుక వంటి అక్రమ రవాణా కట్టడి చేసేలా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసిన జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నారని తెలిపారు.

## స్వతంత్ర అభ్యర్థులు గా నామినేషన్





**రఘునాథపాలెం ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా ర ఘునాథ పాలెం మండలం పాపటపల్లి గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా తరుపున సర్పంచ్ మహిళ అభ్యర్థిగా ప రృత మమత, మహమ్మద్ ఖాజాబి గురువారం నామినేషన్ వేశారు. గ్రామపంచాయతీ కార్యాలయం లో రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలు దాఖ లు చేశారు. గ్రామ ప్రజలకు సేవ చేయాలనే ధ్యేయంతో సర్పంచ్ పదవికి పోటీ చేయాలని నిర్ణయించి నట్లు తెలిపారు. గ్రామ అభి వృద్ధి, పారదర్శక పాలన, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం ఇవే తన ప్రాధా న్యతలు అని పేర్కొన్నారు. గ్రామానికి అవసరమైన ప్రతీ పనిని సాధించేందుకు కృషి చేస్తాను అని చెప్పారు. నిరంతర ప్రజా సేవ చేయడం తన బాధ్యత అని హామీ ఇచ్చారు. ప్రజల హృదయా లలో నిలవడమే నా లక్ష్యం అంటూ ప్రజల ఆశీర్వాదం గ్రామ ప్రజల అభి మానం, సహకారమే తమ విజయం నిర్ణయిస్తుందని అన్నారు.

## డిప్లొమా కోర్సులకు దరఖాస్తు గడువు డిసెంబర్ 1 వరకు పొడిగింపు

- **ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్**

**ఖమ్మం ప్రతినిది ప్రజా జ్యోతి:** డిప్లొమా కోర్సులకు దరఖాస్తు గడువు డిసెంబర్ 1 వరకు పొడిగించడం జరిగిందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల నందు డిప్లొమా ఇన్ అనస్థీషియా టెక్నిషియన్, డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ 2 సంవత్సరాల వ్యవధి గల కోర్సులలో 30 చొప్పున సీట్లు ఉన్నాయని, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.అర్హులైన విద్యార్థులలో మొదటి ప్రాధాన్యత బైపిసి విద్యార్థులకు ఉంటుందని, తర్వాత ఎంపిసి,ఇతర విద్యార్థులకు తదుపరి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.అభ్యర్థులు ముందుగా https://tspmb.telangana.gov.in/ నందు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ఫారం ప్రింట్ తీసుకొని అవసరమైన ధృవపత్రాలతో కలిపి డిసెంబర్ 1న సాయంత్రం ఐదు గంటల లోపు ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో సమర్పించాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను ఉద్దేశించి ముఖ్యనాయకులతో సమావేశం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం గారి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది, ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల ఉద్దేశించి నాయకులు ఒక్కరొకరుగా మాట్లాడుతూ గత పాలకులను గద్దె దించడానికి ప్రస్తుత ప్రభుత్వాన్ని ఏర్పాటుకు మన సహకారం ఎంతో జరిగిందని తెలిసిన విషయమే ఇకపై గ్రామస్థాయి నుంచి తెలుగుదేశంపార్టీ పోటీ చేయాలనే ఈ కార్యక్రమ ఉద్దేశం కనుక గ్రామ మండల జిల్లా నాయకత్వం మొత్తం శ్రమించి తమతో కలిసి వచ్చే పార్టీలతో నేతలు ఎవరికి వారు సమన్వయం కుదిరించుకొని వీలైతే ఏకగ్రీవం లేదా సర్పంచులను ఉప సర్పంచ్ వార్డు మెంబర్లను గెలిపించుకొని తీసుకురావాలని ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ సత్తా ఏంటో నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో టిడిపి ఖమ్మం జిల్లా నేతలు కొండబాల కర్ణాకర్, మల్లెంపాటి అప్పారావు, వడ్డేం విజయ్, గుత్తా సీతయ్య, , చెరుకూరి చలపతి రావు, రాజేశ్వరి, వనమా వాసు, మందడపు సుధాకర్, పోటు రామారావు, వాసిరెడ్డి భాస్కరరావు, కనుకుంట్ల కుమార్, ఆర్ ఎం రామయ్య, చంద్ర రవి, మందపల్లి కోటేశ్వరరావు, చలసాని ఝాన్సీ, మందపల్లి రజిని, రావుట్ల సత్యనారాయణ, రంజిత్, ప్యారిస్ వెంకన్న, తాత సుధాకర్, కీలారు సురేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## తొలిరోజు మధిర మండలంలో 19 నామినేషన్లు దాఖలు



**మధిర ప్రజా జ్యోతి** మధిర మండలంలో వివిధ గ్రామ పంచాయతీలకు తొలి రోజు 19 నామినేషన్లు దాఖలైనట్లు అసిస్టెంట్ ఎన్నికల అధికారి బి వెంకటేశ్వర్లు తెలిపారు. నామినేషన్ దాఖలైన వారిలో మల్లారం, వెంకటాపురం, దెందుకూరు, మాటూరు పేట, మహాదేవపురం, తొండల గోపవరం, గ్రామపంచాయతీలకు ఒక్కొక్కటి నామినేషన్ దాఖలు అయ్యాయి. మాటూరు రాయపట్నం, నక్కలగరుబు, ఖమ్మంపాడు, ఇల్లూరు, గ్రామపంచాయతీలకు రెండు చొప్పున నామినేషన్ దాఖలు అయ్యాయి. సైదల్లిపురం గ్రామపంచాయతీలో మూడు నామినేషన్ దాఖలు అయ్యాయి.

## ఎన్నికల కోడ్ ప్రస్తుతం అమలులో ఉంది తస్మాత్ జాగ్రత్త

- **సీఐ మురళి**




**ముదిగొండ నవంబర్ 27 (ప్రజా జ్యోతి ):** విద్వాంస, ప్రేరేపిత వాక్యాలు, నాయకులు, పార్టీ ల గురించి వాట్సాప్ గ్రూప్ లో పోస్టు లు సెండ్ చేసిన, షేర్ చేసిన ఇగ అంతే.దీంతో వాట్సాప్ గ్రూపులు నిర్వహిస్తున్న వారితోపాటు గ్రూప్ అడ్మిన్ గా ఉన్నవారు తగు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. అనవసరమైన, వివాదాస్పదమైన, మతపరమైన, వ్యక్తిగతంగా ఇబ్బందులు కలిగించే విషయాలను వాట్సాప్ గ్రూపులలో ఫార్వర్డ్ చేసి అనవసర సమస్యలను కొనితెచ్చుకోవద్దు, పోలీస్ కేసుల పాలు కావద్దు.అనవసర విషయాలు గ్రూపులలో వివాదాస్పద విషయాలు గ్రూపులలో ఫార్వర్డ్ అయిన వెంటనే గ్రూప్ అడ్మిన్ గా ఉన్నవారు తక్షణమే వాటిని రిమూవ్ చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలికి అభినందనల వెల్లువ

- **ఆమె సేవలు అభినందనీయం మాజీ ఎంపీపీ సామినేని**



**ముదిగొండ నవంబర్ 27( ప్రజా జ్యోతి )** గత మూడు సంవత్సరాలుగా మండలంలో వైద్య సేవలందించిన డాక్టర్ అరుణా దేవి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్గా బదిలీ కావడంతో విషయం తెలుసుకున్న మండల ప్రజల ప్రముఖులు గత రెండు రోజులుగా ఆస్పత్రికి చేరుకొని పదోన్నతి పై ఆమెకు అభినందనల వెల్లువ కొనసాగుతోంది విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంకా మల్లయ్య గడ్డం వెంకటేశ్వర్లు చెరుకుపల్లి బిక్షం తదితరులు డాక్టర్ ని సన్మానం చేసిన వారిలో ఉన్నారు అదేవిధంగా హాస్పటల్ స్టాప్ కూడా ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల పొత్తులపై అవగాహన సమావేశం

- **బిఆర్ఎస్ సిపిఎం మండల స్థాయి సమావేశం**

**ముదిగొండ నవంబర్ 27 (ప్రజా జ్యోతి )** స్థానిక సంస్థలు ఎన్నికలలో ఇరు పార్టీల ముఖ్య మండల నాయకులు సమావేశం ముదిగొండలో జరిగింది. ఈనెల 29న ముదిగొండ మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం మధ్యాహ్నం 2 గంటలకు జరగనున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డిలు తెలిపారు. ఈ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్చార్జి మాజీ జెడ్పిటిసి చైర్మన్ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు,సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్ పాల్గొంటారు. కావున ఇరు పార్టీల నాయకులు ప్రకటించిన అభ్యర్థులను వెంటబెట్టుకుని తీసుకుని రాగలరు అని అన్నారు. ఈరోజు ప్రాథమికంగా జరిగిన ఇరు పార్టీల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు సామినేని హరిప్రసాద్, బంకా మల్లయ్య, గడ్డం వెంకట్, చెరుకుపల్లి బిక్షం,పచ్చ సీతారామయ్య, మేడ ఎల్లయ్య, సిపిఎం పార్టీ నుండి మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం నాయకులు రాయల శ్రీనివాస్ రావు, మంకెనదామోదర్, కోలేటి ఉపేందర్, వేల్పుల భద్రయ్య, మందరపు వెంకన్న, మెట్టెల సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు

- ఎర్రుపాలెం ఎస్సై రమేష్ కుమార్



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలోసామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు అని ఎర్రుపాలెం ఎస్సె రమేష్ కుమార్, హెచ్చరించారు. ఈ సందర్భంగా పంచాయతీ ఎన్నికలను ఉద్దేశించి రమేష్ కుమార్ మాట్లాడుతూ. ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు. ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం, షేర్ చేయడం నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. ఒక గ్రూపులో ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణించబడతారు అని తెలిపారు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్ట్‌లను ఫార్వర్డ్ చేసిన వారిపైనా కేసులు నమోదు చేయబడతాయని పెర్కొన్నారు. కాబట్టి, సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారి పై కఠిన చర్యలు తప్పవని. వారిపై కేసులు కూడా తప్పక నమోదు చేస్తామని తెలిపారు.

# మొలుగు మాడు సర్పంచ్ అభ్యర్థిని గా నామినేషన్ దాఖలు చేసిన గంటా తిరుపతమ్మ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని ములుగుమాడ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఘంటా తిరుపతమ్మ గురువారం నామినేషన్ దాఖలు చేసినారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలు గుర్తు చేసుకోవాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క ఆశీస్సులతో ములుగుమాడు గ్రామాన్ని ప్రగతి పదంలో నడిపిస్తానని మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లేపల్లి బాబురావు రేళ్ళచర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వలసపల్లి రమేష్ ను పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి నవంబర్27(ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని యథాలకుంట గ్రామానికి చెందిన వలసపల్లి రమేష్ అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం వారి స్వగ్రాహానికి వెళ్లి ఆయన పరిస్థితి పరిశీలించారు. ఆరోగ్యంపై పలు సూచనలు,సలహాలు అందజేసి మెరుగైన వైద్యం చేపించుకోవాలని తెలియజేశారు. ఆయనకు జరిగిన వైద్య పరీక్షల నివేదికను పరిశీలించి అండగా ఉంటాను ఇబ్బంది ఉంటే రండి అని హామీ ఇచ్చారు. ఆమె వెంట మాజీ సర్పంచ్ తాటి మోహన్ రావు,మాజీ ఉప సర్పంచ్ వెచ్చా రామ్ ప్రసాద్, తమ్మిన రవి, ఈశ్వర్,పల్లె రామకృష్ణ,బొట్టు మధుసూదన్,చింత లక్ష్మీ నారాయణ,బాలకృష్ణ కాంగ్రెస్ అభిమానులు ఉన్నారు.

# కల్లూరులో జరుగనున్న టీ ఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ విస్తృత సమావేశాలను జయప్రదం చేయండి

- టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి



**మధిర ప్రజా జ్యోతి :**తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు వచ్చే ఆదివారం ఉదయం పది గంటల నుండి కల్లూరు మండల కేంద్రంలో అమరజీవి జియావుద్దీన్ ప్రాంగణం వేముల శ్రీనివాస్ వేదిక(ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్) లో జరుగునున్నాయని ఈ సమావేశాల ప్రారంభ సభకు ఉపాధ్యాయులు విద్యా అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని టీఎస్ యుటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద్ రావు, మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి నాగరాజు ఏ వినోద్ రావు, ఖమ్మం అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి బి కృష్ణయ్య లు పిలుపునిచ్చారు.ఖమ్మం జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు విజయవంతం కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక సిపిఎస్ జిహెచ్ఎస్ మధిర నందు జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు ఉదయం పది గంటలకు ఉపాధ్యాయుల మహాప్రదర్శనతో (కల్లూరు నూతన బస్టాండ్ నుండి జూనియర్ కాలేజ్ గ్రౌండ్ రకు) ప్రారంభమవుతుందన్నారు. ఈ సమావేశాలకు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు చావ దుర్గాభవాని గ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారన్నారు. విద్యారంగా పరిణామాలు, ఉపాధ్యాయుల సమస్యలు–పరిష్కార మార్గాలు లక్ష్యంగా సమావేశాలు కొనసాగుతాయన్నారు.కావున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో యుటిఎఫ్ మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, కాజ సునీత, కోశాధికారి బైర్ల చెన్నయ్య, కార్యదర్శులు జిబిఎం ఎస్ రాణి, జి విజయలక్ష్మి,వూట్ల కొండలరావు, పఠాన్ బాజిఖాన్, నిమ్మగడ్డ,గోపీచంద్, కే హేమామాలిని, ఎ.రవి,వై సాంబశివరావు, రాజారావు, వెంకటనర్సయ్య, ఎ ండి హుస్సేన్, చెడే రాణి,ఎన్ స్వప్న,ఎన్ శిరీష వాణి, స్వాతి,జె.విజయ, జి భూలక్ష్మి, బి.రాణి, వై వి రమణ,హసీనా బేగం,అఫ్రత్ జహ,ఉపేంద్ర, ఈశ్వరి బాయి, వై.చిన్ని, స్వర్గం శ్రీనివాసరావు, వి.సాంబయ్య, కే అర్జున్, ఎం విజయ్ కుమార్,పోతినేని రాజేష్, కోటేశ్వర రావు, సూరయ్య, సుల్తానా,రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన ఎన్నికల హడావుడి

- గ్రామాల్లో సందడి వాతావరణం

**వేంసూరు నవంబర్ 27 ప్రజాజ్యోతి:**వేంసూరు మండలంలో మొదలైన ఎన్నికలు హడావుడి ప్రతి గ్రామంలో సందడి వాతావరణం ఆశవాహుల్లో టెన్షన్ మొదలయింది.ఎన్నికలు నోటిఫికేషన్ తో ప్రతి గ్రామంలో కొత్త సర్పంచ్ లు కోసం కసరత్తు ప్రారంభం అయింది నాయకులు అభ్యర్థులు కోసం సర్వే చేస్తున్నారు గ్రామ పంచాయతీ ఎన్నికలు అంటే డబ్బులు మద్యంతో ముడిపడిఉంది దీనితో పాటు మంచివారు అయితేనే గెలిచే అవకాశం ఉంది అభ్యర్థులు ఓట్లు కోసం పడరాని పాట్లు పడుతున్నారు కొంతమంది అభ్యర్థులు బి పాం వస్తుందో రాదో అనే టెన్షన్ లో ఉన్నారు ఏది ఏమైనా గ్రామాలకు ఎన్నికల సందడి ప్రారంభం అయింది.

# సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు

- సిఐ ఉస్మాన్ షరీఫ్
- పోలీసులు ప్రత్యేక నిఘా ప్రజా జ్యోతి వ్యవస్థ..
- నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** సోషల్ మీడియా ద్వారా పెట్టకూడదన్నారు.సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు అని గురువారం, సిఐ ఉస్మాన్ షరీఫ్ హెచ్చరించారు.ఈ సందర్భంగా పంచాయతీ ఎన్నికలవేళ ఉద్దేశించి మాట్లాడుతూ.ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు. ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం, షేర్ చేయడం నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. ఒక గ్రూపులో ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణించబడతారు అని తెలిపారు.ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్ట్‌లను ఫార్వర్డ్ చేసిన వారిపైనా కేసులు నమోదు చేయబడతాయని పెర్కొన్నారు. కాబట్టి, సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారి పై కఠిన చర్యలు తప్పవని. వారిపై కేసులు కూడా తప్పక నమోదు చేస్తామని తెలిపారు.

# మండలస్థాయి ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్, డిబేట్ లో ప్రతిభ కనపర్చిన వేముల సిరిచందన



**మధిర ప్రజా జ్యోతి** మధిర మండల స్థాయిలో గురువారం మధిర ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిపిఎస్ నందు ఈ ఎల్ టి ఏ (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ )ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్, డిబేట్ కాంపిటీషన్ లలో మాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వేముల సిరిచందన అద్భుతమైన ప్రతిభ కనపస్తూ రెండు విభాగాలలో ద్వితీయస్థానం సాధించిందని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిచందన కు అభినందనలు తెలియజేస్తూ పదవీ విరమణ చేసినప్పటికీ మాటూరు గ్రామంపై అభిమానంతో ఆంగ్లభాషపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్న సంక్రాంతి శ్రీనివాసరావు పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయిని విరామరత్నంలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సిరి చందన స్ఫూర్తితో మిగిలిన విద్యార్థులు కూడా ఆంగ్లభాష్ పై పట్టు సాధించడానికి ప్రయత్నించాలి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మేడేపల్లి శ్రీనివాసరావు, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, బొగ్గుల శ్రీనివాస రెడ్డి , పగిడిపల్లి ఇస్సాక్, రామరత్నం, ఎం వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న వాహన రిజిస్ట్రేషన్ కార్డు పబ్లిక్ నోటీసు




**రఘునాథపాలెం ప్రజాజ్యోతి :** ఖమ్మం నగరానికి చెందిన కరిషా ఉపేందర్ తండ్రి పేరు గోపయ్య అను వ్యక్తి ఇండికా వి టూ డి.ఎల్.స్ మోడల్ వాహనం ఎ. పి.01 అర్ 3444 అను నంబర్ గల కారుకి సంబంధించిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (రిజిస్ట్రేషన్ బుక్) తేదీ 15 నవంబర్ 2025 న తెలియకుండా స్థానిక మంచుకొండ పరిసర ప్రాంతం లో పోగొట్టుకున్నందున ఎవరైనా దొరికితే రఘునాథ పాలెం పోలీస్ స్టేషన్లో సమాచారం అందజేయగలరని కోరారు. ఈ కారుకి సంబంధించిఎవరైనా దుర్వినియోగం చేసినా చట్ట పరిధిలో బాధ్యత వహిస్తారని కారు యజమాని కరిషా ఉపేందర్ ఈ సందర్భంగా తెలిపారు.